ఎంఎల్‌డీ వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ వద్ద అధికారితో మాట్లాడుతున్న కలెక్టర్

నీటి సరఫరాకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలి

- పెద్దపల్లి కలెక్టర్ ముజామ్మిల్‌ఖాన్

అంతర్గాం, ఏప్రిల్ 4: రాబోయే మూడు నెలల పాటు నీటి సరఫరా అంచనా ప్రతిపాదనలను సిద్ధం చేయాలని హెచ్‌ఎండబ్ల్యూఎస్ అధికారులను కలెక్టర్ ముజామ్మిల్‌ఖాన్ ఆదేశించారు. గురువారం మూర్మూర్‌లో ఉన్న 160 ఎంఎల్‌డీ వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్‌ను క్షేత్రస్థాయిలో పరిశీలించిన కలెక్టర్ నీటి శుద్ధి తీరును తెలుసుకొని హెచ్‌ఎండబ్ల్యూస్ ఇంటెక్‌వెల్‌ను సందర్శించారు. గోదావరి నుంచి నీటి డ్రాయింగ్ పాయింట్ పరిశీలనతో కలెక్టర్ అందుబాటులో ఉన్న నీరు, ప్రతి రోజు నీటి సరఫరాపై ఆరా తీశారు. ఇక్కడి నుంచి హైదరాబాద్ తాగునీటి అవసరాలకు, స్థానిక ఆర్‌ఎఫ్‌సీఎల్ పరిశ్రమకు నీటి సరఫరా చేస్తున్నామని చెప్పారు. నీటి సరఫరాపై రెండు రోజుల్లో సంయుక్త సమావేశం ఏర్పాటు చేసి రాబోయే మూడు నెలల పాటు నీటి సరఫరాకు చేయడానికి కావాల్సిన ప్రతిపాదనలు, అందుబాటులోకి ఉన్న నీటి నిల్వలు, పూర్తి వివరాలతో హాజరు కావాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎండబ్ల్యూస్ డీజీఎం రామకృష్ణ, ము ర్మూర్ వాటర్‌ప్లాంటు మేనేజర్ సతీశ్, ఎరువుల కర్మాగారం ప్రొడక్షన్ డీజీఎం షా, సీనియర్ మేనేజర్ అమోల్ సోనారే, డీఈ ఎస్‌వైపీ కీర్తి, మిషన్ భగీరథ గ్రిడ్ ఏఈ తదితరులు ఉన్నారు.

నిలదీశారు.. నీళ్లు విడిపించుకున్నారు..

- తొమ్మిదేళ్లలో ఎన్నడూ ఇలాంటి పరిస్థితి చూడలేదంటున్న రైతులు

కమాన్‌పూర్, ఏప్రిల్ 4: కళ్లెదుట పొలాలు ఎండిపోతుంటే చూడలేక... కాలినడకన గుండారం రిజర్వాయర్‌కు వచ్చిన ఆ మూడు గ్రామాల రైతులు అధికారులను నిలదీశారు. పంటలు ఎండిపోతున్నాయని నీరందించి ఆదుకోవాలని ఆందోళనకు దిగారు. తొమ్మిదేళ్లలో ఇలాంటి పరిస్థితి రాలేదనీ, ఇప్పుడే ఎందుకు వచ్చిందంటూ ప్రశ్నించారు. ఉన్నతాధికారులు చెబితేనే నీళ్లు ఇడుస్తామంటే అప్పటిదాకా పొలం ఎండిపోవాలా? నీళ్లు విడవకపోతే ఇక్కడే ఆత్మహత్య చేసుకుంటామని తెగేసి చెప్పారు. గుండారం రిజర్వాయర్ వద్ద బేగంపేట, నవాబ్‌పేట, ఆదివారంపేట గ్రామాల రైతులు దిగువకు సాగునీరు విడుదల చేయాలంటూ బుధవారం ఆందోళన చేసిన విషయం విదితమే. అధికారుల దృష్టికి రావడంతో గురువారం సాగునీటిని విడుదల చేశారు. కల్వచర్ల, లొంకకేసారం, రత్నాపూర్ ఆయకట్టుకు సాగునీరు సరఫరా అవడంతో పాటు బేగంపేట చెరువులోకి కూడా నీరు చేరుతున్నది. అలాగే నవాబ్‌పేట, బేగంపేట ప్రాంతాలకు కూడా సాగునీరు సరఫరా కానున్నది. ప్రస్తుతం శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నుంచి గాకుండా మంథని 2 టీఎంసీ ప్రాజెక్టు ద్వారా ఎల్లంపల్లి ప్రాజెక్టు నీరు ఎన్టీపీసీ రిజర్వాయర్ నుంచి సరఫరా చేస్తున్నారు. డీ-83 కాలువ ద్వారా సాగునీరు గుండారం రిజర్వాయర్‌కు వచ్చే అవకాశాలు సన్నగిల్లాయి. ఎస్సారెస్పీలో నీటి నిల్వ తగ్గడమే కారణంగా తెలుస్తోంది. మొత్తానికి రైతులు పట్టుబటి ఇప్పటికప్పుడైతే నీళ్లు విడుదల చేయించుకున్నారు. కాగా నీటి విడుదలను కాంగ్రెస్ మండల నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు పరిశీలించారు.

గుండారం రిజర్వాయర్ నుంచి నీటిని విడుదల చేస్తున్న అధికారులు

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★Wanted Agents, Associates Franchise throughout Telangana for Abroad Medical College Admission. 8881116865 / 8881115253.
NT-311882-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

వారసంత ప్రహరీ కూల్చివేత

జ్యోతినగర్, ఏప్రిల్ 4: ఎన్టీపీసీ వారసంత చుట్టూ ఎన్టీపీసీ నిర్మిస్తున్న ప్రహరీని గురువారం చిరు వ్యాపారులు కూల్చివేశారు. రామగుండం ఎమ్మెల్యే మ క్కాన్ సింగ్ రాజ్‌ఠాగూర్ వీరికి మద్దతు తెలిపారు. వివరాలు..ఎన్టీపీసీ మేడిపల్లి సెంటర్ గ్రీన్ బెల్ట్ ఏరియాలో అక్రమంగా నిర్మించిన కట్టడాలను ఇటీవల రామగుండం నగరపాలక సంస్థ కూల్చివేసింది. ప్రత్యామ్నాయంగా చిరువ్యాపారులకు సమీప వారంతపు సంతాలో ముందున్న ఖాళీ స్థలాన్ని చూపించినట్లు రెండు రోజుల క్రితం బల్దియా కమిషనర్ సీహెచ్ శ్రీకాంత్ తెలిపారు. అయితే ఎన్టీపీసీ యాజమాన్యం బుధవారం రాత్రి నుంచి వారసంత చుట్టూ ప్రహరీ నిర్మిస్తున్నది. విషయం తెలుసుకున్న చిరువ్యాపారులు తమకు కేటాయించిన స్థలం చుట్టూ ప్రహరీ కట్టడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ కూల్చివేశారు. విషయం తెలుసుకున్న రామగుండం ఎమ్మెల్యే ఘటనా స్థలానికి చేరుకొని చిరు వ్యాపారులకు అండగా నిలిచారు.

నేషనల్ ఎస్సీ కమిషన్ మెంబర్‌కు సన్మానం

రాంచందర్‌ను సన్మానిస్తున్న నీరటి శ్రీనివాస్

కోల్‌సిటీ, ఏప్రిల్ 4: ఇటీవల జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడిగా నియమితులైన వొడ్నాల రాంచందర్‌ను రామగుండం బీ ఆర్ ఎస్ నియోజక వర్గ సమన్వయ కమిటీ సభ్యుడు నీరటి శ్రీనివాస్ ఆత్మీయంగా సన్మానించారు. గురువారం న్యూఢిల్లీలోని ఆయన కార్యాలయంలో మర్యాద పూర్వ కంగా కలిసి శాలువాతో సన్మానించి శుభా కాంక్షలు తెలిపారు. ఎస్సీల హక్కులు, పరిరక్షణ పై ఆయనతో చర్చించినట్లు తెలిపారు.

మోసం చేసేందుకే బీజేపీ సత్యాగ్రహదీక్ష

పెద్దపల్లిరూరల్, ఏప్రిల్ 4: పార్లమెంట్ ఎన్నికల ముందర రైతులను మోసం చేసేందుకే బీజేపీ సత్యాగ్రహ దీక్షల పేరుతో నాటకమాడుతున్నదని బీఆర్ఎస్ రాష్ట్ర నేత కొంకటి లింగమూర్తి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మద్దతు ధర కోసం ఆందోళనకు దిగిన అన్నదాతను పిట్టల్లా చంపించిన ఆ పార్టీకి రైతుల గురించి మాట్లాడే అర్హతలేదన్నారు.

'పోలింగ్'పై అవగాహన కలిగిఉండాలి

- పెద్దపల్లి అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్ బీ గంగయ్య
- ఎన్నికల అధికారులకు శిక్షణ

పెద్దపల్లి కమాన్: మాట్లాడుతున్న అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి గంగయ్య, హాజరైన అధికారులు, సిబ్బంది

పెద్దపల్లి కమాన్/పెద్దపల్లిటౌన్ ఏప్రిల్ 4: పోలింగ్ రోజు పాటించాల్సిన నిబంధనలపై పోలింగ్ అధికారులు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని పెద్దపల్లి పార్లమెంటరీ నియోజకవర్గం పెద్దపల్లి శాసనసభ సెగ్మెంట్ సహాయ రిటర్నింగ్ అధికారి బీ గంగయ్య అన్నారు. పెద్దపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం పెద్దపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో పోలింగ్, సహాయ పోలింగ్ అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పోలింగ్ అధికారులు ఎన్నికల కమిషన్ నిబంధనలు, మార్గదర్శకాలను అధ్యయనం చేయాలన్నారు. పోలింగ్ రోజు ఉదయం మాక్ పోలింగ్ నిర్వహించాలని, ఆ తర్వాత వీవీ ప్యాట్‌లో స్లిప్పులను తొలగించాలని, సీఆర్‌సీ తప్పనిసరిగా చేయాలని నిర్దేశించారు. పోలింగ్ ముగిసిన తర్వాత కంట్రోల్ యూనిట్లో తప్పనిసరిగా క్లోజ్ బటన్ నొక్కాలని సూచించారు. పోలింగ్ రోజున ప్రతి రెండు గంటలకు నమోదవుతున్న పోలింగ్ శాతం వివరాలను అందజేయాలని పేర్కొన్నారు. ఇబ్బందులు ఎదురైతే వెంటనే సెక్టార్ అధికారులకు సమాచారం అందించాలన్నారు. పోలింగ్ కేంద్రానికి వచ్చిన ఓటరు గుర్తింపు కార్డు పరిశీలించి, ఓటరు జాబితాలో ఉన్న అతని వివరాలను చూసుకుని, రిజిస్టర్‌లో పేరు నమోదు చేయాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ రాజ్‌కుమార్, పాఠశాల అకాడమిక్ అధికారి పీఎం షేక్, రెవెన్యూ అధికారులు, పోలింగ్, సహాయ పోలింగ్ అధికారులు పాల్గొన్నారు.

ప్రిసైడింగ్ ఆఫీసర్లకు శిక్షణ

జ్యోతినగర్, ఏప్రిల్ 4: పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా పెద్దపల్లి పార్లమెంటు ఎన్నికల ప్రిసైడింగ్ ఆఫీసర్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్లకు గురువారం ఎన్టీపీసీ ఈడీసీ హాల్‌లో శిక్షణ కార్యక్రమం జరిగింది. స్థానిక సంస్థల ఆదనపు కలెక్టర్ జే అరుణ శ్రీ అధ్యక్షతన నిర్వహించిన శిక్షణలో మాస్టర్స్ ట్రైనర్స్ పోలింగ్ ఈవీఎంలపై శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల విధులు చేపడుతున్న ప్రిసైడింగ్ ఆఫీసర్లకు ఎన్నికల నిర్వహణపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. పోస్టల్ బ్యా లెట్ కోసం ఫారం 12తో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇక్కడ రామగుండం తహసీల్దార్ కుమారస్వామి, పాలకుర్తి తహసీల్దార్ జ్యోతి, డిప్యూటీ తహసీల్దార్లు ఎం తిరుపతి, ఎన్ విజయ్, ఎంఈవో రాజయ్య, మాస్టర్స్ ట్రైనర్స్ అంజన్‌కుమార్, జింక మల్లేశం, కెడం శ్రీనువాస్, శ్రీధర్‌రావు, హరిప్రసాద్, గద్దె శ్రీనివాస్ ఉన్నారు.

అవగాహన తప్పనిసరి..

రామగిరి, ఏప్రిల్ 4: పోలింగ్, సహాయ పోలింగ్ అధికారులు నిబంధనలు, విధులపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని మంథని శాసన సభ సెగ్మెంట్ సహాయ రిటర్నింగ్ అధికారి వీ.హనుమా నాయక్ సూచించారు. స్థానిక జేఎన్‌టీయూ కళాశాలలో మంథని సెగ్మెంట్ పరిధిలోని పోలింగ్ అధికారులకు గురువారం శిక్షణ తరగతులను నిర్వహించారు. మే 13న జరిగే పోలింగ్‌ను ప్రశాంతంగా విజయవంతం చేసేందుకు ఎన్నికల కమిషన్ నిబంధనలు, మార్గదర్శకాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. గతంలో అనేక మార్లు పోలింగ్ విధులు నిర్వహించిప్పటికీ ప్రతి ఎన్నిక ప్రత్యేకంగా ఉంటుందని, కొత్త నిబంధనలు వస్తుంటాయని అధికారులు ఎవరూ నిర్లక్ష్యం వహించకుండా పోలింగ్ నిర్వహణపై అవగాహన ఉండాలన్నారు. పోలింగ్ ముగిసే సమయంలో నిబంధనలు పాటిస్తూ అవసరమైన రిపోర్టులు అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్లు ఎండీ అరీ పోద్దీన్, నాగరాజు, రాంచందర్‌రావు, రాజయ్య, మాస్టర్ ట్రైనర్లు, ప్రిసైడింగ్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

బాలికలను అన్నింటా ప్రోత్సహించాలి

మనస్వినికి నగదు బహుమతి అందిస్తున్న అరుణశ్రీ

సుల్తానాబాద్ ఏప్రిల్ 4: బాలికలను అన్ని రంగాల్లో ప్రోత్సహించాల్సిన బాధ్యత తల్లిదండ్రులు, ఉపాధ్యాయులపై ఉందాలని అల్ఫోర్స్ చైర్మన్ నరేందర్‌రెడ్డి పిలుపునిచ్చారు. బేటి బచావో బేటి పడావోలో భాగంగా సుల్తానాబాద్ అల్ఫోర్స్ స్కూల్‌కు చెందిన బిరుదు మనస్విని అదనపు కలెక్టర్ జే అరుణశ్రీ, డీఈవో మాధవి జి ల్లా కేంద్రంలో ప్రత్యేకంగా అభినందించి నగదు బహుమతిని అందజేశారు. ఈ సం దర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ వి ద్యార్థులను ఆసక్తి ఉన్న రంగాల్లో శిక్షణ ఇప్పిస్తే అద్భుత ఫలితాలు సాధిస్తారని చె ప్పారు. గ్రామీణ క్రీడాకారులు సైతం పట్టణ ప్రాంతాల క్రీడాకారులకు దీటుగా రాణించడం సంతోషదాయకమన్నారు. మనస్వి ఛత్తీస్‌గఢ్‌లోని కోర్బాలో జరిగిన అండర్ 14 జాతీయ బేస్‌బాల్ పో టీల్లో పాల్గొని అద్వితీయమైన ప్రతిభ చూ పిందని కొనియాడారు. ఇక్కడ డీవైఎస్‌వో సురేశ్, ప్రిన్సిపాల్, అధ్యాపకులు ఉన్నారు.

'ఐఏఎస్'లో ఘనంగా వీడ్కోలు హంగామా

పదో తరగతి విద్యార్థులకు జ్ఞాపికను అందజేస్తున్న పాఠశాల డైరెక్టర్ హేమలత

ఫర్టిలైజర్‌సిటీ, ఏప్రిల్ 5: వీడలేక.. వీడ్కోలిక అంటూ పదో తరగతి విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు పలికారు గోదావరిఖని ఎల్‌బీ నగర్‌లో గల ఐఏఎస్ పాఠశాల విద్యార్థులు. స్కూల్ ఆవరణలో గు రువారం నిర్వహించిన వీడ్కోలు వేడుకలను డైరెక్టర్ పేరం హేమలతా శ్రీకాంత్ ప్రారంభించి మాట్లాడారు. కళాశాల స్థాయికి వెళ్తున్న విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యనభ్యసించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. పదో తరగతి విద్యార్థులకు జ్ఞాపికలను అందజేసి వీడ్కో లు పలికారు. విద్యార్థినీ, విద్యార్థులు ఆ టపాటలతో అలరించారు. అనంతరం ప దో తరగతి విద్యార్థులు పాఠశాల విడిచి వె ళ్తున్నందుకు భావోద్వేగానికి లోనయ్యా రు. ప్రిన్సిపాల్ శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో టీచర్లు పూర్ణచందర్, శివ, ఆయేషా, బాలరాజు, ప్రసాద్, సదానందం, మల్లీశ్వరి, సునీత పాల్గొన్నారు.

ప్రతిష్ఠాపనోత్సవాల్లో ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి

ప్రతిష్ఠాపనోత్సవాల్లో హుజూరాబాద్ ఎమ్మెల్యే కౌశిక్

ఓదెల, ఏప్రిల్ 4: కనగర్తిలో జరుగుతున్న గ్రామదేవతల విగ్రహాల ప్రతిష్టాపనోత్సవాల్లో హుజూరాబాద్ ఎమ్మెల్యే కా డి కౌశికరెడ్డి గురువారం పాల్గొని పూజలు చేశారు. అలాగే పెద్దపల్లి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ, జడ్పీటీసీ గంట రాములు ఉత్సవాలకు హాజరయ్యారు.

కాల్వశ్రీరాంపూర్ హైస్కూల్‌లో మాక్‌పోలింగ్

మాక్ పోలింగ్ నిర్వహిస్తున్న విద్యార్థులు

కాల్వశ్రీరాంపూర్, ఏప్రిల్4: పార్లమెంట్ ఎన్నికల్లో ఓటింగ్ శాతం పెంచేందుకు కాల్వశ్రీరాంపూర్ హైస్కూల్ లో గు రువారం మాక్‌పోలింగ్ నిర్వహించినట్లు హెచ్‌ఎం నరేడ్ల సునీత తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులతో ఓటర్ లిస్ట్ తయారు చేయించి, ఎన్నికల సి బ్బందిని ఏర్పాటు చేసి, ఎన్నికలను నిర్వహించినట్లు వెల్లడించారు. ఇక్కడ టీచర్లు వెంకటేశ్, సత్యప్రకాశ్‌రావు, వెంకటస్వామి, దినేశ్, జ్యోత్స్న కిషన్, ఏసు, అజ్మత్‌బీ ఉన్నారు.

ఓదెలలో డీపీవో పర్యటన..ప్రగతి పనుల పరిశీలన

రోడ్లను పరిశీలిస్తున్న డీపీవో ఆశాలత

ఓదెల, ఏప్రిల్ 4: ఓదెలలో జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత గురువారం పర్యటించారు. ఈ సందర్భంగా పల్లె ప్రగతి పనులను పరిశీలించారు. సెగ్రిగేషన్ షెడ్లు శ్మశానవాటిక, రోడ్లుపై శుభ్రత, మురుగుకాల్వల నిర్వహణపై ఆరా తీశా రు. గ్రామ పంచాయతీ రికార్డులను తనిఖీ చేశారు. తాగునీటి సరఫరాపై ప్రజలు, జీపీ సిబ్బంది తో మాట్లాడారు. తాగునీటికి ఇబ్బందులు రాకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని సూచించారు. వెంట ఎంపీవో కాటం భాస్కర్, కార్యదర్శి సత్యనారాయణరెడ్డి తదితరులు ఉన్నారు.

జూలపల్లి : కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి ప్రవీణ్‌రెడ్డి

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

రామగిరి, ఏప్రిల్ 4: మండలంలోని కల్వచర్ల, లొంకకేసారం, నాగెపల్లి, నవాబుపేట, లద్నాపూర్, రాజాపూర్ గ్రామాల్లో గురువారం ధాన్యం కొనుగోలు కేంద్రాలు డీఆర్డీవో రవీందర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు నిర్ణీత ప్రమాణాల మేరకు ధాన్యం తెచ్చి మద్దతు ధర పొందాలని సూచించారు. కార్యక్రమంలో డీపీఎం రవి, ఏపీఎం స్వరూపరాణి, సీసీలు శంకర్, రమేశ్, శోభారాణి పాల్గొన్నారు.

జూలపల్లి మండలంలో..

జూలపల్లి, ఏప్రిల్ 4: జూలపల్లి సింగిల్ విండో ఆధ్వర్యంలో గురువారం పెద్దాపూర్, కుమ్మరికుంట, కోనరావుపేట, జూలపల్లి గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారు. జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి ప్రవీణ్‌రెడ్డి కేంద్రాలు ప్రారంభించి మాట్లాడారు. మొదటి రకం క్వింటాల్ ధాన్యంకు ప్రభుత్వం రూ. 2203, రెండో రకం రూ. 2183 వేలు మద్దతు ధర చెల్లిస్తుందని వెల్లడించారు. నిర్వాహకులు కేంద్రాల వద్ద రైతులకు అన్ని వసతులు కల్పించాలని సూచించారు. ఏవో ప్రత్యూష, ఏఈవో శ్రీవాణి, సీఈవో గీస సురేశ్, సీసీ కాల్వ మల్లేశం ఉన్నారు.

ధర్మారం మండలంలో..

ధర్మారం,ఏప్రిల్4: మండలంలోని కటికెనపల్లి, కొత్తూరులో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సెర్ప్ ఏపీఎం దేవరకొండ తులసీమాత ప్రారంభించారు. సెంటర్లలో రైతులకు అన్ని వసతులు కల్పించాలని నిర్వాహకులకు ఆమె సూచించారు. ఇక్కడ జీపీ కార్యదర్శులు సమ్మయ్య, విజయ, సెర్ప్ సీసీ సామంతుల సత్యనారాయణ, వీవో అధ్యక్షురాళ్లు రామగుడు భాగ్యలక్ష్మి,రేషవేని లావణ్య, సీఏలు పుష్పలత, లక్ష్మి పాల్గొన్నారు.

కాల్వశ్రీరాంపూర్ మండలంలో..

కాల్వశ్రీరాంపూర్, ఏప్రిల్4: మండలంలోని అన్ని గ్రామాల్లో సెర్ప్, సహకార సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధా న్యం కొనుగోలు కేంద్రాలను తహసీల్దార్ జాహెద్ పాషా, ప్రత్యేకాధికారులు, సీఈవోలు కోలేటి శ్రీనివాస్, విజేందర్ గురువారం ప్రారంభించారు. రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఏపీఎం కనుకయ్య కోరారు.

సింగరేణి సీఎండీకి ఘన సన్మానం

సీఎండీ బలరాం నాయక్‌ను సన్మానిస్తున్న ఏఐటీయూసీ నాయకులు

గోదావరిఖని, ఏప్రిల్ 4: సింగరేణిలో 2023లో నిర్దేశిత బొగ్గు ఉత్పత్తి లక్ష్యం 70 మిలియన్ టన్నులు సాధించిన సందర్భంగా ఏఐటీయూసీ ఆధ్వర్యంలో గురువారం హైదరాబాద్‌లో సీఎండీ బలరాం నాయక్‌కు పుష్పగుచ్ఛం అందించి, శాలువా కప్పి సన్మానించారు. ఏఐటీయూసీ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి రాజ్‌కుమార్ మాట్లాడుతూ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సీఎండీని కోరగా తప్పకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. సింగరేణి మనుగడ కొనసాగాలంటే కొత్త గనులు రావాలని అడగగా.. త్వరలోనే కొత్తగూడెం వీకే 7 గని, ఎల్లందు ఏరియాలోని ఎక్స్‌టెన్షన్ గని, తాడిచెర్ల 2 గనికి త్వరలోనే అనుమతి ఇచ్చే అవకాశం ఉందని, ఒడిశాలోని నైనీ ఓసీపీకి పర్మిషన్ వచ్చినా బొగ్గు తీసేందుకుకొన్ని అడ్డంకులు ఉన్న నేపథ్యంలో వాటిని కూడా త్వరలోనే అధిగమించి ఉత్పత్తి జ రుగుతుందన్నారు. ఖాళీలను అంతర్గతంగా అర్హులైననుద్యోగులతో ఇప్పటికే నోటిఫికేషన్ ఇచ్చి భర్తీ చేశామని తెలుపుతూ ఇంకా చాలా మంది చదువుకున్న ఉద్యోగులు టెక్నికల్‌గా కూడా అర్హత కలిగిన ఉద్యోగులు ఉ న్నందున విండ్ పవర్, ఐడల్ పవర్, థర్మల్ పవర్, సోలార్ పవర్ జనరేషన్‌లు మన సంస్థ ద్వారానే చేప ట్టి కు శిక్షణ ఇచ్చి పదోన్నతులు కల్పించుకుందామని తెలిపారు. చైర్మన్‌ను కలిసిన వారిలో యూనియన్ నేతలు మిర్యాల రంగయ్య, కే.సారయ్య, వైవీ రావు, వీరభద్రయ్య, ముస్కె సమ్మయ్య, మడ్డి ఎల్లా గౌడ్, నర్సింగరావు తదితరులు ఉన్నారు.

మతసామరస్యానికి ప్రతీక ఇఫ్తార్

ఎమ్మెల్యే విజయరమణారావుకు పండ్లు తినిపిస్తున్న ముస్లిం

కాల్వశ్రీరాంపూర్, ఏప్రిల్4: రంజాన్ నెలలో ఇచ్చే ఇఫ్తార్ విందులు మతసామరస్యానికి ప్రతీకని పెద్దపల్లి ఎమ్మెల్యే సీహెచ్ విజయరమణారావు పేర్కొన్నారు. కాల్వశ్రీరాంపూర్‌లో ముస్లింలకు ఎమ్మెల్యే గురువారం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ముస్లింల సంక్షేమానికి సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేక కృషి చేస్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగాని సారయ్యగౌడ్, నాయకులు గాజన వేన సదయ్య, అల్లం దేవేందర్ ఉన్నారు.

అదుపు తప్పి కారు బోల్తా

ఓదెల, ఏప్రిల్ 4: కొలనూర్‌లో గురువారం సాయంత్రం కారు అదుపు తప్పి బోల్తా పడ్డది. అందులో ప్రయాణిస్తున్న కుటుంబ సభ్యులు ప్రాణాపాయం నుంచి బయటపడ్డారు. ముత్తా రం మండలం ఓడెడ్ నుంచి హైదారాబాద్‌కు కారులో వెళ్తుండగా, ప్రమాదవశాత్తు కారు ముందు టైరు పేలిపోయి రోడ్డు పక్కన పల్టీలు కొట్టి బోల్తా ప డింది. అందులో ప్రయాణిస్తున్న రమేశ్‌రెడ్డి, ఆయన భార్య, చిన్నారి కొడుకు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. ఘటనా స్థలాన్ని పొత్కపల్లి ఎస్ఐ అశోక్‌రెడ్డి సందర్శించి పరిశీలించారు.

యువతి పెండ్లికి చేయూత

కమాన్‌పూర్, ఏప్రిల్ 4: మండల కేంద్రంలోని పేదింటి యువతి సానియా వివాహానికి గురువారం దాతలు క్వింటాల్‌న్నర బియ్యం వితరణ చేశారు. సానియాకు తండ్రి లేకపోవడంతో తల్లే అన్నీతానై కూతురి పెండ్లి జరిపిస్తున్నది. విషయం తెలుసుకున్న దాతలు ఇనగంటి రామారావు, సుందరం ఫౌండేషన్ చైర్మన్ బోనాల వెంకటస్వామి, కోలేటి శేఖర్, హెల్పింగ్ హ్యాండ్స్ అధ్యక్షుడు నారగోని సతీశ్, గుండారానికి చెందిన సింగరేణి కార్మికులు ఇరుగురాల్ల ప్రతాప్, రాచకొండ నాగరాజు సాయం అందించారు.

ఆహార ప్యాకెట్ల పంపిణీ

కోల్‌సిటీ, ఏప్రిల్ 4: రామగుండం కార్పొరేషన్ 44వ డివిజన్ కార్పొరేటర్ ఎండీ ముస్తఫా జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఖని బస్టాండ్, పోచమ్మ మైదానం, ప్రధాన కూడళ్లలో చిరు వ్యాపారులు, నిరాశ్రయులకు దాదాపు 500 మందికి ఆహారం ప్యాకెట్లను అందజేశారు. అమ్మపరివార్ అనాథాశ్రమంలో పిల్లలు, వృ ద్ధులకు అన్నదానం చేశారు. కార్యక్రమాల్లో కార్పొరేటర్ మహంకాళి స్వామి, నాయకులు బాలరాజు, దూళికట్ట సతీశ్, గట్ల రమేశ్, పీక అరుణ్‌కుమార్, బత్తుల భరత్, పంజా శ్రీనివాస్, ఇండ్ల ఓదెలు, మిట్టపల్లి మహేందర్, శివ, సిరిపురం మహేశ్, రాపెల్లి కార్తీక్, బబ్బి, ఓంకార్, అవినాష్, శివ, శంకర్ పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

జ్యోతినగర్(రామగుండం), ఏప్రిల్ 4: రామగుండం తహసీల్దార్ ఆఫీసు ఆవరణలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని గురువారం స్థానిక సంస్థల ఆడిషనల్ కలెక్టర్ జే అరుణశ్రీ ప్రారంభించారు. అంతకుముందు కలెక్టర్ కార్యాలయంలో సర్టిఫికెట్ల జారీని పరిశీలించి అధికారుల పనితీరును అడిగి తెలుసుకున్నారు. ఇక్కడ రామగుండం తహసీల్దార్ కుమారస్వామి, డిప్యూటీ తహసీల్దార్ తిరుపతి, సిబ్బంది ఉన్నారు.

సర్వసభ్య సమావేశం

జూలపల్లి, ఏప్రిల్ 4: మండల పరిషత్ ఆఫీసులో ఎంపీపీ కూసుకుంట్ల రమాదేవి అధ్యక్షతన గురువారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్య, వైద్యం, వ్యవసాయం, విద్యుత్, తాగునీరు, పౌర సరఫరాలు, గ్రామీణ ఉపాధి హామీ శాఖల పనితీరు, అభివృద్ధి పనుల గురించి చర్చించారు. ఇక్కడ వైస్ ఎంపీపీ మొగురం రమేశ్, ఎంపీటీసీలు తమ్మడవేని మల్లేశం, కత్తెర్ల శ్రీనివాస్, గొట్టెముక్కుల రజని, ఎంపీడీవో పద్మ, ఏవో ప్రత్యూష, డీటీ అబూబాకర్, వైద్యాధికారులు సంపత్‌రెడ్డి, అజారొద్దీన్, ఎంపీవో కిరణ్, ఏఈలు అశోక్, సుమలత, ఏపీవో సదానందం ఉన్నారు.

చీరెల పంపిణీ

జ్యోతినగర్, ఏప్రిల్ 4: ఎన్టీపీసీ పట్టణ పరిధి 23వ డివిజన్ మాజీ కార్పొరేటర్ దాసరి సావిత్రి జయంతి సందర్భంగ